విశాఖపట్టణం
శుక్రవారం 17 ఏప్రిల్ 2026

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 83 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



**మహిళలకు నెలకు రూ. 2,500**

## నిరుద్యోగులకు రూ. 4,000

3

# ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు

**ఉత్తరాది, దక్షిణాది తేడాలు లేవు**

**మహిళా బిల్లు వారి హక్కు**

**అడ్డుపడే వారిని మహిళలు క్షమించరు**

**లోక్ సభలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు**





(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు , నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే శక్తులను దేశంలోని మహిళలు ఎన్నటికీ క్షమించరని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎవరైతే ఈ బిల్లును అడ్డుకుంటారో, వారు సుదీర్ఘకాలం పాటు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని ఆయన హెచ్చరించారు. గతంలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే ఏ విషయంలోనైనా అడ్డుపడిన ఏ ఒక్కరినీ మహిళలు వదిలిపెట్టలేదని ఆయన గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్లు అనేది ప్రభుత్వం ఇచ్చే బహుమతి కాదని, అది వారి హక్కు అని ఆ స్పష్టం చేశారు.

సుమారు 25-30 ఏళ్ల క్రితమే ఈ ఆలోచన వచ్చినా, అమలులో జరిగిన ఆలస్యాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఆనాడే దీనిని అమలు చేసి ఉంటే బాగుండేదని, అయితే ఇప్పుడు దీనిని ఒక పరిణతి చెందిన దశకు తీసుకువచ్చామని చెప్పారు. దశాబ్దాలుగా మహిళలకు దక్కాల్సిన ఈ గౌరవాన్ని ఆలస్యం చేసినందుకు, ఇప్పుడు దీనిని ఆమోదించడం ద్వారా ఆ తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం మదర్ ఆఫ్ డెమోక్రసీ అని ప్రధాని అభివర్ణించారు. కాలక్రమేణా అవసరాలకు అనుగుణంగా చట్టాలను మెరుగుపరచుకోవడమే ..మిగతా 2లో



## ఏపీలో 38.. తెలంగాణలో 26

**పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి**

**ఏ రాష్ట్రానికి నష్టం జరగనివ్వం**

**హోం మంత్రి అమిత్ షా వెల్లడి**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై లోక్‌సభలో మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, 2029 వరకు జరిగే అన్ని ఎన్నికలు పాత పద్ధతిలోనే జరుగుతాయని క్లారిటీ ఇచ్చారు. కాబట్టి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అఖిలేష్ యాదవ్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన గెలుస్తారా లేదా అనేది వేరే విషయమని, కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని షా అన్నారు. అధికారాన్ని నిలుపుకోవడానికే ఈ బిల్లును ప్రవేశపెట్టారని కొందరు అంటున్నారని, అయితే ..మిగతా 2లో

# దేశం కంటే ఘోరంగా ఏపీ విభజన

**అశాస్త్రీయంగా, ఘోరంగా విడగొట్టారు**

**ఏపీకి జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ దే బాధ్యత**

**రేవంత్ హైబ్రిడ్ ఫార్ములా పూలిష్ గా ఉంది**

**తెలుగు రాష్ట్రాలపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు**



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

డిలిమిటేషన్ బిల్లుపై లోక్ సభలో ప్రసంగించిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఏపీ విభజనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వాళ్లు దేశ విభజన చేసిన దాని కన్నా ఘోరంగా ఏపీని విభజించారని కాంగ్రెస్ పై మండిపడ్డారు. లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన చర్చలో కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తీరుపై తేజస్వీ సూర్య తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో బ్రిటిష్ వారు భారతదేశాన్ని విభజించిన దానికంటే అత్యంత ..మిగతా 2లో

**రూ. 100 కోట్లు ఇస్తే**

## మా నాన్న రాజీనామా

**ఎన్నికల ఖర్చును పార్టీ తిరిగి ఇచ్చేయాలి**

**రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటాం**

**సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం కుమారుడు సుమన్ వ్యాఖ్యలు**

(సత్యవేడు - జయజయహే)



సత్యవేడు రాజకీయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. తన తండ్రిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉందని, తమను రాజకీయంగా సమాధి చేసేందుకు కొందరు కావాలనే లైంగిక ఆరోపణల డ్రామా ఆడించారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పార్టీ కోసం తాము ఇప్పటివరకు రూ. 100 కోట్లు ఖర్చు చేశామని, ఆ డబ్బును తమకు తిరిగి ఇచ్చేస్తే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటామని ఆయన సంచలన డిమాండ్ చేశారు. తమ సామాజిక వర్గానికి ..మిగతా 2లో



## మహిళా రిజర్వేషన్‌కు తొలి అడుగు వేసింది...జగనే!

**పదవులు, పనుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు**

**ఏకంగా చట్టం చేసిన నాటి ముఖ్యమంత్రి జగన్**

**వైయస్సార్‌సీపీ మహిళా విభాగం నేతలు స్పష్టీకరణ**

**ప్రధాని మోదీ రిజర్వేషన్ బిల్లును స్వాగతించిన**

**వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి**


విశాఖపట్నం, , జయ జయహే :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును వైయసఆర్‌సీపీ స్వాగతించింది. మహిళా సాధికారతకు తొలి అడుగు వైయస్ జగన్ వేసారని, వైయస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలోనే మహిళలకు స్థానిక సంస్థల పదవులు, నామినేటెడ్ ..మిగతా 2లో

# చంద్రబాబు స్వీయ జనగణన

**వివరాలను పోర్టల్‌లో నమోదు**

**ప్రతీ ఒక్కరూ భాగస్వామం కావాలని పిలుపు**



(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో ఈ రోజు నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. 'హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్' కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఈ రోజు ప్రారంభమైంది. ౦వ.ఎవఅంబం.ప్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా చంద్రబాబు తన వివరాలను నమోదు చేశారు. ఇందులో మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను జనగణన డైరెక్టర్ జె.నివాస్ ..మిగతా 2లో

**దైవ దర్శనానికి వెళ్తుండగా**

# ఘోర ప్రమాదం



**కర్నూలు జిల్లాలో బొలెరో వాహనం లారీ ఢీకొని ప్రమాదం**

**ఘటనలో 8 మంది మృతి, 12 మందికి గాయాలు**

**మృతులు కర్ణాటకలోని చిక్ మంగళూరుకు చెందిన వారిగా గుర్తింపు**

2

For a pure tomorrow.. జయహో

# ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు

మొదటి పేజీ తరువాయి...

ప్రజాస్వామ్య సౌందర్యమని ఆయన చెప్పారు. వేల ఏళ్ల మన ప్రజాస్వామ్య ప్రయాణంలో, సగం జనాభాకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఈ ప్రయాణానికి కొత్త కోణాన్ని అద్దే పవిత్ర అవకాశం ఈ సభకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నామన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఒకటేనని..ఉత్తరాది, దక్షిణాది తేడాలు లేవన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనగానే కొంత మంది విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే తేడాలు లేవని అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నామన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు క్రెడిట్ తమకు అవసరం లేదని.. విపక్షాలకే ఇస్తామన్నారు. వారికి ప్రచారం చేయిస్తానన్నారు. పేపర్లలో ప్రకటన ఇస్తానని హామీ ఇస్తానన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రధాని నరేంద్ర మోదీ అఖిలేష్ యాదవ్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. అఖిలేష్ యాదవ్ నాకు మిత్రుడు, అందుకే ఆయన అప్పుడప్పుడు నాకు మద్దతు ఇస్తుంటారు. నేను సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గం నుండి వచ్చిన మాట నిజమే, కానీ అందరినీ కలుపుకుని వెళ్లడమే నా బాధ్యత. రాజ్యాంగం నాకు ఈ మార్గాన్ని చూపింది, నా దృష్టిలో రాజ్యాంగమే అత్యున్నతమైనదని మోదీ వ్యాఖ్యానించారు.







## దైవ దర్శనానికి వెళ్తుండగా
# ఘోర ప్రమాదం

**కర్నూలు జిల్లాలో బొలెరో వాహనం లారీ ఢీకొని ప్రమాదం**

**ఘటనలో 8 మంది మృతి, 12 మందికి గాయాలు**

**మృతులు కర్ణాటకలోని చిక్ మంగళూరుకు చెందిన వారిగా గుర్తింపు**

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంత్రాలయం మండలంలోని చిలకలడోన వద్ద బొలెరో-రెడీమిక్స్ వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా, 12 మంది క్షతగాత్రులయ్యారు. వారిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరులోని హాస్పిటల్‌కు తరలించారు.

ప్రమాద ఘటనా స్థలంలోనే ఐదుగురు మృతి చెందగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

మృతుల వివరాలు : ఈ ఘోర ప్రమాద ఘటనలో మృతులు కర్ణాటక రాష్ట్రంలోని చిక్ మంగుళూరు కనయాకనహళ్లి ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వాసులు కుమార్(60) , సునీల్(40) , దీపిక వీణ(35) బెల్లి(3 ఏళ్లు) , మీనాక్షి(50 ఏళ్లు) , పుట్టమ్మ, తాయమ్మ(60) , లోలాక్షిగా గుర్తించారు.

దైవదర్శనానికి వెళ్తుండగా : కర్ణాటకలో రాష్ట్రంలోని చిక్‌మంగళూరుకు చెందిన కొందరు భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారమందుకున్న వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో బొలేరో వాహనంలో 23 మంది ఉన్నట్లుగా పోలీసులు వివరించారు.

“చిలకలడోన గ్రామం దగ్గర నేషనల్ హైవే 167 పైన రోడ్డు ప్రమాదం జరిగింది. బీదర్ నుంచి టుముకూరు వైపుగా వెళ్తున్న రెడీమిక్స్ లారీని ఎదురుగా వస్తున్న, మంత్రాలయం వెళ్తున్న వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలు, మూడేళ్ల వయసున్న బాలిక, ఇద్దరు పురుషులు మృతి చెందారు. గాయపడ్డ వారిలో ఏడుగురిని కర్నూలోని ఆస్పత్రికి తరలించగా, మరో నలుగురు ఎమ్మిగనూరులో చికిత్స పొందుతున్నారు. ఒక వ్యక్తి పరిస్థితి నిలకడగా ఉంది. మరిన్ని వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది .- భార్గవి, డీఎస్పీ ఎమ్మిగనూరు

మృతులకు ప్రధాని సంతాపం : మంత్రాలయం రోడ్డు ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు కేంద్రం తరపున రూ.2లక్షల చొప్పున పరిహారాన్ని మోదీ ప్రకటించారు.

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు : రోడ్డు ప్రమాద దుర్ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ జరిపించాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

మితిమీరిన వేగమే ప్రాణం తీస్తోందా? : ఇటీవల జరుగుతోన్న వరుస ప్రమాదాలతో ప్రజలు బెంబేళెత్తిపోతున్నారు. చాలా ఘటనల్లో మితిమీరిన వేగం, మద్యం సేవించి, నిర్లక్ష్యపూరితంగా డ్రైవింగ్ చేయడం లాంటివి కారణమవుతున్నారు. రాష్ట్రంలో రోజూ ఏదో చోట రోడ్లు నెత్తురోడుతూనే ఉన్నాయి. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు ఎంతగా చెబుతున్నప్పటికీ వాహనదారులు పెడచెవిన పెట్టడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. కర్నూలు బస్సు ప్రమాద ఘటన మర్చిపోకముందే మరో ప్రమాదం జరగడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# దేశం కంటే ఘోరంగా ఏపీ విభజన

మొదటి పేజీ తరువాయి...

అశాస్త్రీయంగా, ఘోరంగా కాంగ్రెస్ పార్టీ ఏపీని విడగొట్టిందని ఆయన మండిపడ్డారు. విభజన సమయంలో తెలుగు ప్రజల సెంటిమెంట్లను, ఆర్థిక వనరులను కాంగ్రెస్ పట్టించుకోలేదని, ఆ పాపం ఇప్పటికీ ఆ పార్టీని వెంటాడుతూనే ఉంటుందని విమర్శించారు. విభజన వల్ల ఏర్పడిన గాయాలు ఇప్పటికీ మానలేదని, ఏపీ ప్రజలకు జరిగిన అన్యాయానికి కాంగ్రెసే బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 50:50 ఫార్ములాను తేజస్వీ సూర్య అత్యంత తెలివి తక్కువ ప్రతిపాదన గా కొట్టిపారేశారు. రేవంత్ రెడ్డికి ఈ సలహా ఎవరు ఇచ్చారో కానీ, అది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల జీఎస్‌డీపీ అనేది ఏటా మారుతూ ఉంటుందని, అలాంటప్పుడు ప్రతి ఏటా సీట్లను మార్చడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ఆర్థిక అభివృద్ధి ప్రాతిపదికన ఓటు హక్కు లేదా సీట్ల కేటాయింపు ఉండాలనడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన ఎద్దేవా చేశారు. ఆదాయం లేదా జీడీపీ ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండాలనే వాదనను తిప్పికొడుతూ తేజస్వీ సూర్య ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ఇచ్చారు. ఆదాయం ప్రకారమే ఓట్లు ఇవ్వాల్సి వస్తే, దేశంలో అత్యధికంగా పన్నులు కట్టే అంబానీకి లక్ష ఓట్లు ఉండాలి, సామాన్యుడికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలి.. ఇది సాధ్యమేనా అని నిలదీశారు. భారత రాజ్యాంగం పేద, ధనిక, కుల, మత విభేదాలు లేకుండా ఒక్కరికి ఒకే ఓటు అనే గొప్ప సూత్రాన్ని అందించిందని, దానిని మార్చాలని చూడటం అజ్ఞానమే అవుతుందని విమర్శించారు. పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయంగా ఈ ప్రక్రియ జరుగుతుందని, ఎవరికీ అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వంటి వారు ఇలాంటి అశాస్త్రీయ ఫార్ములాలు తీసుకువచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. విభజన తరవాత దక్షిణాదికి 23.9 శాతం సీట్ల ప్రాతినిధ్యం ఉంటుందన్నారు.

# చంద్రబాబు స్వీయ జనగణన

మొదటి పేజీ తరువాయి...

సీఎంకి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని చంద్రబాబుకి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఎన్యూమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలని రూపొందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా లెక్కల కార్యక్రమం 2 దశల్లో జరుగనుందని మొదటి దశలో ఈ రోజు నుంచే ఇళ్ల గణన ప్రారంభమైందని వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే 2వ దశలో జనాభా లెక్కల సేకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇళ్ల గణన కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. మొత్తం ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.



# ఏపీలో 38.. తెలంగాణలో 26

మొదటి పేజీ తరువాయి...

అలా చెబుతున్న వారికే తమ అధికారాల గురించి తనకంటే బాగా తెలుసని ఆయన అన్నారు. ప్రభుత్వానికి కుల గణన నిర్వహించడం ఇష్టం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోం మంత్రి కొట్టిపారేశారు. “ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని ప్రభుత్వ మంత్రివర్గం కుల గణన నిర్వహించాలని నిర్ణయించింది, తదుపరి గణన నిర్వహించడానికి షెడ్యూల్ చేయడం జరిగింది. ప్రస్తుతం అడుగుతున్న ప్రశ్నలలో కులం ప్రస్తావన లేదనే అపోహ వ్యాప్తి చెందుతోంది. ఈ గణన రెండు భాగాలుగా నిర్వహించడం జరుగుతుంది. మొదట, అన్ని ఇళ్లను జాబితా చేస్తారు, ఆపై ఆ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను జాబితా చేస్తారు” అని అమిత్ షా లోక్‌సభలో స్పష్టం చేశారు.

డీలిమిటేషన్ కమిషన్ గురించి ప్రస్తావిస్తూ, డీలిమిటేషన్ కమిషన్‌లో మేము ఎలాంటి మార్పులూ చేయలేదని తెలిపారు. కేవలం డీలిమిటేషన్ కమిషన్ చట్టాన్ని యథాతథంగా పునరావృతం చేశాము. ఒకవేళ ఇందులో మార్పులు చేసి ఉంటే, మేము మాత్రం అలా చేయమని అమిత్ షా తెలిపారు. డీలిమిటేషన్ కమిషన్ నివేదికను పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించినప్పుడు మాత్రమే అమలు చేస్తారు. ఇది 2029కి ముందే జరిగే విషయం కాదు, 2029 వరకు జరిగే ఎన్నికలు కూడా పాత స్థానాల్లోనే జరుగుతాయి. పాత పద్ధతిలో ఎన్నికలు జరిగినా అఖిలేష్ యాదవ్‌కు భయపడాల్సిన పనిలేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చకు స్పందిస్తూ, దానిపై గందరగోళం సృష్టిస్తున్నారని అమిత్ షా అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చకు స్పందిస్తూ, ఈ బిల్లు వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని షా అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యలో ఎలాంటి తగ్గుదల ఉండదని ఆయన తెలిపారు. తెలంగాణలో సీట్లు 17 నుంచి 26కు, కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో లోక్‌సభ సీట్లు 39 నుంచి 59కి పెరుగుతాయని ఆయన చెప్పారు.

# మహిళా రిజర్వేషన్‌కు తొలి అడుగు వేసింది...జగనే!

మొదటి పేజీ తరువాయి...

పదవులు, కాంట్రాక్ట్ పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధం చేశారని పార్టీ మహిళా విభాగం నేతలు స్పష్టం చేశారు. మహిళలను రాజకీయ, సామాజికంగా ముందుకు తీసుకెళ్లే దిశగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఆదర్శప్రాయమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. గురువారం ఆమె విశాఖలో మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో మహిళలను రాజకీయంగా, సామాజికంగా ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజు నుంచే కృషి చేశారన్నారు. మహిళా రక్షణకు పెద్దపీట వేస్తూ దిశ చట్టం, దిశ యాప్ తీసుకువచ్చి, ప్రత్యేక పోలీస్ స్టేషన్లు, ప్రతి సచివాలయంలో మహిళా పోలీసులను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటు చేసి మహిళలకు న్యాయం త్వరగా అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలే ప్రధాన లబ్ధిదారులుగా రూపొందించారని అందులో భాగంగానే అమ్మ ఒడి, చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలపరిచారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఇవ్వకపోయినా స్థానిక సంస్థల్లో 50 శాతం కంటే ఎక్కువగా మహిళలకు అవకాశాలు కల్పించి రాజకీయ సాధికారతకు బాటలు వేశారని వైయస్ జగన్ పాలనలో మహిళలు రాజ్యాంగ పదవుల్లో గౌరవంగా సేవలందించారన్నారు.

## రూ. 100 కోట్లు ఇస్తే
# మా నాన్న రాజీనామా

మొదటి పేజీ తరువాయి...

చెందిన నాయకులను తొక్కేస్తున్నారని ఆరోపిస్తూనే, గౌరవం లేని చోట మేము ఉండలేం, మా డబ్బే మాకు ముఖ్యం అనే రీతిలో బాబు, లోకేష్‌లను ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై 2024 సెప్టెంబర్‌లో ఒక మహిళా టీడీపీ కార్యకర్త లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ కొన్ని వీడియోలను బయటపెట్టడం పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన టీడీపీ అధిష్టానం, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందన్న కారణంతో తక్షణమే ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే, ఆ తర్వాత బాధితురాలు కోర్టులో తన ఆరోపణలు వెనక్కి తీసుకున్నప్పటికీ, అధిష్టానం మాత్రం ఆదిమూలంపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయలేదు. ఇది ఆ కుటుంబంలో తీవ్ర అసంతృప్తికి దారితీసింది.

### ఆవేదన వెనుక అసలు కారణం

సస్పెన్షన్ ఎత్తివేయకపోవడమే కాకుండా, సత్యవేడు నియోజకవర్గంలో ఆదిమూలాన్ని కాదని గంగా ప్రసాద్ వంటి ఇతర నేతలను ఇన్ఛార్జిగా నియమించే ప్రయత్నాలు జరుగుతుండటం సుమన్‌ను ఆగ్రహానికి గురిచేసింది. ఎన్నికల సమయంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి గెలిచిన తర్వాత, ఒక ఆరోపణ రాగానే తమను ఇలా పక్కన పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆయన భావిస్తున్నారు. అందుకే, మేము పెట్టిన రూ. 100 కోట్లు ఇచ్చేస్తే రాజీనామా చేస్తాం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సత్యవేడు టీడీపీలో ఆదిమూలంకు, ఇతర స్థానిక నేతలకు మొదటి నుంచీ పొసగడం లేదు. ప్రోటోకాల్ విషయంలోనూ, నియోజకవర్గ అభివృద్ధి పనుల విషయంలోనూ ఆదిమూలం వర్గాన్ని ఇతర నేతలు అడ్డుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదిమూలంపై వచ్చిన లైంగిక ఆరోపణలు కూడా ఒక పథకం ప్రకారం జరిగిన కుట్రలో భాగమేనని, తన తండ్రి రాజకీయ జీవితాన్ని ముగించేందుకే ఈ డ్రామా ఆడారని సుమన్ ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు క్రమశిక్షణ విషయంలో రాజీ పడకూడదన్న ఉద్దేశంతోనే ఆదిమూలంపై సస్పెన్షన్ కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. వీడియోలు బయటకు రావడం వల్ల పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అయ్యిందని, మళ్ళీ ఆయనను చేర్చుకుంటే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని అధిష్టానం భావిస్తోంది. అదే సమయంలో, సత్యవేడులో బలమైన ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని సిద్ధం చేయడంపై లోకేష్ దృష్టి సారించడంతో ఆదిమూలం కుటుంబం ఇప్పుడు గొంతు పెంచింది. ప్రస్తుతం సత్యవేడు టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఒకవైపు ఆదిమూలం తన పదవిని కాపాడుకుంటూనే మళ్ళీ పార్టీలోకి రావాలని ప్రయత్నిస్తుండగా, మరోవైపు ఆయన కుమారుడు బహిరంగంగా విమర్శలు చేయడం ద్వారా పార్టీని ఇరకాటంలో పెడుతున్నారు.

# మహిళలకు నెలకు రూ. 2,500
# నిరుద్యోగులకు రూ. 4,000

మొదటి పేజీ తరువాయి...

అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు ప్రజలకు టీవీకే పార్టీ భారీ హామీలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే 60 ఏళ్ల లోపు వయస్సు ఉన్న మహిళలందరికీ నెలకు 2 వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపింది. ఈ మేరకు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను టీవీకే చీఫ్ విజయ్ విడుదల చేశారు. రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెలా 3 వేల రూపాయల పింఛను అందిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి 6 ఉచిత సిలిండర్లు ఇస్తామన్నారు.

గృహ వినియోగదారుల కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని వెల్లడించారు. పేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం 8 గ్రాముల బంగారంతో పాటు నాణ్యమైన పట్టుచీరను కానుకగా ఇస్తామని ప్రకటించారు. ప్రతి ఇంటికి పైపుల ద్వారా 100 శాతం సురక్షితమైన తాగునీరును అందిస్తామని హామీ ఇచ్చారు.

నిరుద్యోగ యువత కోసం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి దాని ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కామరాజ్ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా 100 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని విజయ్ ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల కోసం వారి తల్లుల ఖాతాల్లో ఏడాదికి 15వేల రూపాయలు జమ చేస్తామని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు 20 లక్షల రూపాయల వరకు విద్యా రుణాలు కల్పిస్తామని తెలిపారు.

**మాదకద్రవ్య రహిత తమిళనాడు**

పాఠశాలలు, కళాశాల్లో మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన వేదికలు ఏర్పాటు చేస్తామని విజయ్ ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇస్తామన్నారు. ఏటా చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబానికి ఇచ్చే భారీగా పెంచుతామన్నారు. మత్స్యకారులకు రూ.25 లక్షల వరకు ప్రమాద బీమా రక్షణ కల్పిస్తామన్నారు. భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా, చేపలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పిస్తామన్నారు.

**మేనిఫెస్టోలని ఇతర హామీలు**

ప్రతి జిల్లాలో ఆధునిక వసతులతో కూడిన ఉచిత రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు.

విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఎటువంటి ఆస్తుల పూచీకత్తు లేకుండా రూ. 20 లక్షల వరకు ఎడ్యుకేషన్ లోన్ గ్యారంటీ

కృత్రిమ మేధ ఆధారిత ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్ల ఏర్పాటు

నిరుద్యోగ భృతి: గ్రాడ్యుయేట్లకు నెలకు రూ. 4,000 , డిప్లొమా/ఐటీఐ అభ్యర్థులకు రూ. 2,500 స్టైఫండ్

రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది యువతకు తమ సొంత గ్రామాల్లోనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే ఉద్యోగాల కల్పన. వీరికి నెలకు రూ. 18,000 జీతం

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పక్కాగా వార్షిక క్యాలెండర్ విడుదల చేసి, బ్యాక్‌లాగ్ పోస్టులు లేకుండా నియామకాలు

ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల బీమా కవరేజ్

వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ. 3,000కు పెంపు.

ప్రతినెలా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం

ప్రభుత్వ ఉద్యోగులను పాత పెన్షన్ పథకం పునరుద్ధరణను పరిశీలిస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తల జీతాలను రూ. 18,000కు పెంచుతామని మేనిఫెస్టోలో ప్రకటించారు.

**వ్యవసాయంపై ఫోకస్**

విజయ్ తన పార్టీ మేనిఫెస్టోలో వ్యవసాయం, రైతుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది.

5 ఎకరాల లోపు రైతుల సహకార రుణాల 100% మాఫీ. అంతకంటే ఎక్కువ భూమి ఉన్న వారికి 50% రుణమాఫీ.వరి క్వింటాల్‌కు రూ. 3,500, చెరకు టన్నుకు రూ. 4,500లి కనీస మద్దతు ధర.

కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 10,000 నేరుగా ఆర్థిక సాయం.

వేట నిషేధ కాలంలో ఇచ్చే సాయం రూ. 27,000కు పెంపు.



## వంపుగని గురవయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**చుండూరు జయజయహే న్యూస్:**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన ఉద్యమ నేత వంపుగని గురవయ్య గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఎస్సి ఎస్టి మైనారిటీ ల అక్కులపోరాటసమితి ద్వారా అణగారిన వర్గాలకు అండగా నిలబడుతూ ఎంతో మంది కి వారి హక్కులకై అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను, అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రముఖుల చేతులమీదుగా గురవయ్య కు డాక్టరేట్ అందించి, సన్మానించారు. కళ దిక్షితులు ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన సభలో అందజేసినట్లు మనం ఫౌండేషన్ అధ్యక్షులు కడపగండ్ల చక్రవర్తి తెలిపారు. కార్యక్రమంలో వివిధ కళ సేవా రంగాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శ్రీనివాసుల నాయుడు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చొక్కాకుల

**విజయనగరం జిల్లా (జయ జయహే)**

తోటపాలెం లో పరిణయ ఫంక్షన్ హాల్ లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు డా!! గాది శ్రీనివాసుల నాయుడు నేటికి ఒక ఏడాది విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా పి ఆర్ టి యు విజయనగరం జిల్లా శాఖ మరియు శ్రీ యశ్వి స్కూల్, విజయనగరం సౌజన్యంతో ఉపాధ్యాయ, అధ్యాపక ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ విచ్చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు, విజయనగరం కో – ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడు బాబు గాది శ్రీనివాసుల నాయుడు కుటుంబ సభ్యులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**

వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని రాజమహేంద్రవరం సిటీ వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎంపీ మార్గాని భరత్ పిలుపునిచ్చారు. గురువారం తూర్పుగోదావరి జిల్లాలో వివిధ హోదాలకు నియమించబడిన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా సేపేని మునీశ్వరరావును, వైఎస్సార్ టీయూసీ సిటీ ప్రెసిడెంట్‌గా దాది గౌరీశంకర్‌ను నియమించారు. అదేవిధంగా 6వ డివిజన్ అధ్యక్షుడిగా నల్ల రామాంజనేయులు, 24వ డివిజన్ అధ్యక్షుడిగా ఎజ్జవరపు శ్రీనివాసరావు, 25వ డివిజన్ అధ్యక్షుడిగా రొక్కం త్రినాధ్, 51వ డివిజన్ అధ్యక్షుడిగా గుత్తుల కోటేశ్వరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా

మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా ప్రతి స్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా వార్డు స్థాయిలో కమిటీలను డెమోక్రటిక్ విధానంలో ఏర్పాటు చేయడం ద్వారా యువ నాయకులకు అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు.

రానున్న రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. క్రింది స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తేనే విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని నాయకులకు సూచించారు. పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని పునరుద్ఘాటించారు.



## మహమ్మద్ నజీర్‌కు విశాఖలో ఘన సన్మానం

**విశాఖపట్నం జయ జయహే**

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ నజీర్ కు విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నజీర్ నియామకాన్ని ముస్లిం మైనార్టీలు గర్వకారణంగా భావిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ రహమతుల్లా (చిన్ని బాయ్) మరియు టిడిపి సీనియర్ నాయకులు కాలేషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముస్లిం మత పెద్దల చేత ప్రత్యేక ప్రార్థనలు జరిపించి నజీర్ కు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పుష్పగుచ్ఛాలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్ ఆలీ, సమీం, ఎండి బాబ్జి, షేక్ జానీ, ఎమ్‌డీ ఆలీ, ఎస్. సుభాని, సభ్యుర్ మరియు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని నజీర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయిలో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ యువనేత మరియు మంత్రి నారా లోకేష్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల తనకు ఉన్న నిబద్ధతను మరింతగా పెంచుకొని, అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.

అలాగే రాష్ట్ర మంత్రులు, జిల్లాలోని శాసనసభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ తనకు అందించిన మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా ముస్లిం మైనార్టీలలో పార్టీకి మరింత ఆదరణ పెంచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ రహమతుల్లా మాట్లాడుతూ... నజీర్ దీర్ఘకాల సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో ఉపాధ్యక్షునిగా నియమించడం గర్వకారణమని పేర్కొన్నారు. మైనార్టీలకు గౌరవం కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ ముస్లిం మైనార్టీల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా మోడల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

**కాజులూరు, జయ జయహే**

కాజులూరు లో మోడల్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఈ ఓ జాన్ పాల్గొన్నారు.ఈ పాఠశాల లో విద్య ను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో వున్నారని ప్రధానోపాధ్యాయులు ఎం దుర్గారావు చెప్పారు. విద్య వల్ల పిల్లలలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని,ముఖ్యం గా విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతమైన లక్ష్యాల సాధనకు ప్రైమరీ పాఠశాల లోనే అవగాహన ఏర్పడుతుందని,పిల్లల దృష్టిని చదువు వైపు సులభం గా మళ్లించవచ్చని జాన్ తెలిపారు. ఈ పాఠశాలలో పిల్లలకు ఆట పాటలు తో పాటు ఉన్నత మైన విద్యాబోధన జరుగుతోందని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కామేశ్వరి చెప్పారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులు(తల్లికి వందనం) తమ తల్లుల కాళ్లు కడిగి నమస్కరించే కార్యక్రమాన్ని చేసారు. ఈ కార్యక్రమం లో తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు..పాఠశాల పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో కాజులూరు క్లస్టర్ హెచ్ ఎం విష్ణుమూర్తి , సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు...



## వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండాలి

**రాజమహేంద్రవరం:**

జాంపేట చేపల మార్కెట్‌ను కమిషనర్ రాహుల్ మీనా సందర్శించారు. కొనుగోలుదారులు, విక్రేతలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. మార్కెట్‌లో శ్లాబ్, ఫ్లోర్ మరమ్మతులు త్వరగా ప్రారంభించాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని విక్రయదారులకు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విడెన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

**రాజమహేంద్రవరం,జయజయహే ప్రతినిధి**

గోకవరంలోని విడెన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ ఒలింపియాడ్ పరీక్షల్లో విశేష విజయాలు సాధించారు. గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లీష్, హిందీ, జీకే వంటి విభాగాల్లో నిర్వహించిన ఈ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు భారీగా పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను అందుకోవడం గర్వకారణంగా నిలిచింది.ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల్లో చాలా మంది మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పతకాలతో పాటు ప్రతిష్టాత్మక సర్టిఫికెట్లు సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థి పవన్ సాయి తన అద్భుత ప్రతిభను కనబరుస్తూ రూ.2,500 నగదు బహుమతిని అందుకోవడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అతని ప్రతిభ పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చింది.ఇక చిన్నారులు కూడా తమ ప్రతిభను



చూపడంలో వెనుకడుగు వేయలేదు. ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు "లిటిల్ స్టార్స్ ఒలింపియాడ్" పరీక్షల్లో పాల్గొని గణితం, ఇంగ్లీష్, సైన్స్, జీకే విభాగాల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను సాధించారు. ఈ చిన్నారులకు పతకాలతో పాటు సర్టిఫికెట్లు, గిఫ్ట్‌లు మరియు ఇతర బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ విజయాలపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా విజేత విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి ప్రతిభను మరింత పెంపొందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని పాఠశాల యాజమాన్యం హామీ ఇచ్చింది.



## కూటమి ప్రభుత్వం యువత
# భవిష్యత్తుతో అట్లాడుతుంది

### విద్యార్థుల కల ఆర్థిక ఇబ్బందులువలన కలగానే మిగులుతుంది..
### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మాటలకే పరిమితం..
### వై.యస్.ఆర్.సి.పి విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు

**విశాఖపట్నం జయ జయహే**



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఉరుకూటి రామచంద్ర రావు , రాష్ట్ర విద్యార్థి కార్యనిర్వాహక అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ్ ఆధ్వర్యంలో యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ముఖ్య నాయుకులు సమావేశం జరిగింది.
ఈసమావేశానికి విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.
ఈసమావేశంలో కె.కె రాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తుతో ఆటలాడుతున్న కూటమి ప్రభుత్వ వైఖరి తీవ్ర నిరాశను కలిగిస్తోంది. ఉద్యోగాల పేరుతో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో విఫలమవడం వల్ల లక్షలాది మంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారు. ఎన్నికల సమయంలో భారీ స్థాయిలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినప్పటికీ,ఆ హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. నోటిఫికేషన్ల ఆలస్యమవడం, ఇప్పటికే విడుదలైన పోస్టులన్ని యువతలో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయి. యువత నైపుణ్యాలను అభివృద్ధి చేస్తామని చెప్పిన స్కిల్ ప్రోగ్రామ్‌లు కూడా సరైన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. పరిశ్రమలు రాకపోవడం, ఉన్న అవకాశాలు కూడా తగ్గిపోవడం వల్ల యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీలు ఇచ్చినా, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ఆలస్యం, స్కాలర్‌షిప్‌లు సమయానికి అందకపోవడం, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత---ఇవన్ని విద్యార్థులపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వ విధానాలు విద్యార్థులకు అనుకూలంగా లేకపోవడం వల్ల వారి ఆశలు, లక్ష్యాలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి. స్కాలర్‌షిప్‌లను సమయానికి అందించి, విద్యా రంగంలో స్థిరత్వాన్ని తీసుకురావాలని అన్నారు.

# కిలగాడ ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తెస్తా!





### సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తాం.. పీఎం జన్ మన్ కింద మళ్లీ హాస్టల్ ఏర్పాటుకు కృషి
### కిలగాడ నా మెట్టినిల్లు.. ఈ గ్రామంతో విడదీయలేని అనుబంధం
### శత వసంతాల వేడుకల్లో జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, జయ జయహే**

కిలగాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని, పాఠశాలలోని సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తానని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర స్పష్టం చేశారు. ముంచంగిపుట్టు మండలం కిలగాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 120 వీళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వసంతాల వేడుకల నిర్వహణ కమిటీ, ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శత వసంతాల వేడుకలు మొదటిరోజు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

తొలిరోజు గురువారం వేడుకలకు సుభద్ర, మూర్తి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న వారికి శత వసంతాల వేడుకల నిర్వహణ కమిటీ, పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతీ దేవి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను సుభద్ర ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా దింసా నృత్యం చేశారు.

**మామ కుళ్లయ్యప్ప సేవలు మరువలేనివి...**

ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ.. కిలగాడ తన మెట్టినిల్లు అని, ఈ గ్రామం అంటే తనకు ఎనలేని ప్రేమ, అభిమానాలు ఉన్నాయని చెప్పారు. తన మామ జల్లిపల్లి కుళ్లయ్యప్ప ఇదే పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు వార్డెన్‌గా సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఆయన ద్వారానే ఈ గ్రామంతో తమ కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఏర్పడిందన్నారు. ఈ పాఠశాల ఎంతో మంది మేధావులను తయారు చేసిందని, కుళ్లయ్యప్ప వార్డెన్‌గా ఉన్న సమయంలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు నేడు వివిధ శాఖల్లో ఉన్నత స్థాయిల్లో ఉన్నారని కొనియాడారు. పదవులు, రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామానికి, పాఠశాలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.

**హాస్టల్, ప్రహరీ నిర్మాణానికి హామీ**

పాఠశాలకు ప్రహరీ లేదన్న విషయం ఇప్పుడే తన దృష్టికి వచ్చిందని, ఇకపై పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సుభద్ర చెప్పారు. గతంలో ఇక్కడ ఉన్న హాస్టల్‌ను తిరిగి రప్పించే బాధ్యత తనదేనన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాగా ఉన్నప్పుడే ఈ పాఠశాల హాస్టల్ గురించి అప్పటి కలెక్టర్‌తో ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో బీసీలకు అవకాశం లేనందున. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా ఇక్కడ హాస్టల్ ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ నిధులతో ప్రహరీ నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.

ఈ చారిత్రాత్మక ఘట్టంలో తనను భాగస్వామ్యం చేసిన పూర్వ విద్యార్థులకు సుభద్ర హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శత వసంతాల వేడుకల నిర్వహణ కమిటీ, పూర్వ విద్యార్థులు సుభద్ర, మూర్తి దంపతులను ఘనంగా సన్మానించారు.



# క్రీడాభివృద్ధికి సమగ్ర చర్యలు

**(సి.హెచ్.ప్రతాప్)**

**క్రీడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర చర్యలు రాష్ట్ర యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. శారీరక దృఢత్వం, మౌలిక వసతుల కల్పన దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు క్రీడా రంగాన్ని బలోపేతం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తయారు చేయాలంటే, గ్రామ స్థాయి నుంచే సరైన వేదికలు, శిక్షణా సదుపాయాలు అవసరమనే భావనతో ఈ కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించడం ఒక కీలక నిర్ణయం. ఈ నిధులతో క్రీడా మైదానాలు, అంతర్గత క్రీడా ప్రాంగణాలు, వ్యాయామశాలలు నిర్మించడమే కాకుండా, ఇప్పటికే ఉన్న వసతులను ఆధునీకీకరించడంపై దృష్టి పెట్టనున్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక సమగ్ర క్రీడా వేదిక ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.**




గ్రామ, మండల స్థాయిలలో మౌలిక సదుపాయాల కల్పన ఈ ప్రణాళికలో ముఖ్య అంశం. గ్రామాల్లో మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రి అందజేత, స్థానిక యువతకు శిక్షణా కార్యక్రమాల నిర్వహణ వంటి చర్యలు నిరంతరం జరుగుతున్నాయి. దీనివల్ల గ్రామీణ యువతకు క్రీడలపై ఆసక్తి పెరిగి, రాష్ట్రానికి కొత్త ప్రతిభావంతులు వెలుగులోకి రావడానికి అవకాశం ఏర్పడుతోంది. శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలు, కళాశాలల్లో వ్యాయామం, క్రీడలను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. యువతలో శారీరక దృఢత్వం పెంపు, ఆరోగ్యకర జీవనశైలి అలవాటు చేయడం ప్రధాన లక్ష్యంగా ఉంది. ప్రజల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఉన్నత స్థాయి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడంపై కూడా దృష్టి పెట్టారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక క్రీడా విద్యాసంస్థలు స్థాపించి, నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ అందించనున్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, ఈత వంటి క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంచితే భవిష్యత్తులో ఉన్నత స్థాయి క్రీడాకారులు తయారవుతారని పాఠశాలల్లో మైదానాల అభివృద్ధి, క్రీడా ఉపాధ్యాయుల నియామకం చేపడుతున్నారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పరిశ్రమల సహకారంతో ఆధునిక క్రీడా ప్రాంగణాలు, ఫిట్‌నెస్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న సమగ్ర చర్యలు రాష్ట్రాన్ని క్రీడల కేంద్రంగా మార్చే దిశగా సాగుతున్నాయి. క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంచుతూ, దేశానికి ప్రతిభావంతులైన క్రీడాకారులను అందించే మార్గంలో రాష్ట్రం ముందడుగు వేస్తోంది.

## సామాజిక సృష్టికర్తలు మహాత్మా పూలే అంబేడ్కర్‌లు

### ఎంబీసీ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న

**తూర్పుగోదావరి జిల్లా (జయ జయహే)**



ఉండ్రాజవరం మండలం నడిపల్లి కోటలో సామాజికవేత్త సిర్రా గోపాల్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతి సందర్భంగా నడిపల్లి కోటలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిలి ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అతి చిన్న వయసు నుండి అవమానాలు గురై సమాజంలో జరుగుతున్న అసమానతులపై అధ్యయనం చేసి. చిన్న లాంతర్ లైట్ పెట్టుకుని చదువుకుని అనేక డిగ్రీలు చేసినటువంటి వ్యక్తి మహాత్మ పూలే అని భారతదేశంలో ఉన్న తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని , వారి శిష్యులుగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశం అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని, ప్రపంచ స్థాయికి ఆదర్శంగా ఎదిగారని అన్నారు, అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఒక కులానికి ఒక ప్రాంతానికి నాయకుడు కాదని, యువత అంతా అర్థం చేసుకుని, అంబేద్కర్ చెప్పిన సిద్ధాంతాలను మనం ఆచరించాలని ఆయన అన్నారు, ఈ సమాజంలో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి ఉన్నత వర్గాలతో పాటుగా పోటీపడే స్థాయికి తీసుకొచ్చిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు, ఆయన భారత దేశంలో పుట్టక పోతే మన బతుకులు హీనంగా ఉండేవని ఆయన మరొక్కసారి గుర్తు చేశారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులకు వర్ధంతి లకు విగ్రహాలకు దండలేసి భోజనాలు ఏర్పాటు చేయటం కాదు అంబేద్కర్ చెప్పినటువంటి ఆలోచన విధానాన్ని ఆచరించి చూపాలని. మన పిల్లలు అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుకూలంగా నడవాలని. అంబేద్కర్ అనేక అవమానాలు గురై మానసిక శోభతో మరణించినటువంటి విషయాన్ని ప్రతి ఒక్కరు కూడా గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు,, ఈ కార్యక్రమంలో మధు మాస్టర్ , ఇజ్రాయిల్ , గడ్డం దయామణి , కెల్లా సింహాచలం గారు తదితరులు పాల్గొన్నారు

# కూటమిలోనూ ఆగని కొల్లేరు విధ్వంసం..!

**- అనైతిక చర్యలతో రాష్ట్రానికి శాపంగా మార్చొద్దు...!**

**- న్యాయ స్థానాల తీర్పులను గౌరవించి కొల్లేరును రక్షించండి**

**- దాని సంరక్షణకు ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తీసుకు రండి**

**- జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆవేదన**

**విశాఖపట్నం, ఏప్రిల్ 16, జయ జయహే :**




మన రాష్ట్రానికి 'వరం' అని పిలుచుకుంటున్న కొల్లేరు సరస్సును ప్రభుత్వాలు తమ అనైతిక చర్యలతో రాష్ట్రానికి శాపంగా మార్చకండని ప్రముఖ పర్యావరణ వేత్త, జర బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లేరు ప్రస్తుత దయనీయ స్థితిని చాలా ఆవేదనతో తగిన సాక్షాధారాలతో వివరించారు. జీవ సరస్సు కొల్లేరు మన కళ్ల ముందే మరణిస్తోందని ఇది కేవలం ఒక నీటి కుంట కాదని ప్రపంచం గుర్తించిన ఒక అపురూపమైన రామ్సర్ సైటని అన్నారు. కానీ, ఈ రోజున ఈ సరస్సు రాజకీయ స్వార్థానికి, అక్రమ ఆక్రమణలకు బలైపోయి మూగ రోదన రోదిస్తోందన్నారు. 2006లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిగిన 'ఆపరేషన్ కొల్లేరు' ద్వారా సుమారు 43,724 ఎకరాల్లో అక్రమ చెరువులను తొలగించారు. ఆ ఫలితం 2009 నాటి మ్యాపుల్లో స్పష్టంగా కనిపించి ఈ జీవ సరస్సు మళ్లీ ఊపిరి పోసుకున్నట్లుగా నిలిచిందన్నారు. అయితే ఆ విజయం ఎంతో కాలం నిలవలేదన్నారు. ప్రభుత్వ అఫిడవిట్ ప్రకారమే, 2007 నుండి 2023 వరకు ఏకంగా 17,771 ఎకరాలు మళ్లీ ఆక్రమణలకు గురయ్యా యన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి నిత్యం మాట్లాడే రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న ఈ కూటమి ప్రభుత్వంలో కూడా కొల్లేరు విధ్వంసం ఆగకపోవడం అత్యంత దురదృష్టకర మన్నారు. ప్రస్తుతం సేకరించిన గూగుల్ మ్యాప్ ప్రకారం ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కొల్లేరు విధ్వంసం జోరందు కోవడం పర్యావరణ ప్రేమికులను తీవ్రంగా కలచి వేస్తోందన్నారు. ప్రభుత్వాలు అంతర్జాతీయంగా 'రామ్సర్ కన్వెన్షన'కు ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నించారు. మన ప్రభుత్వాలు మన భవిష్యత్ తరాలకు ఇచ్చేది విషపూరితమైన నీరు, విషపూరితమైన గాలి, విషపూరితమైన జల సంపద యేనా అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి ఈ కొత్త ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే వాటిని తొలగించాలని, సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని తాను బహిరంగంగా విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు. పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి ఈ అక్రమ చెరువుల విస్తరణపై తక్షణమే విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు.

సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక కొల్లేరు వైల్డ్ లైఫ్ శాంక్చురీలో జరుగుతున్న తాజా ఆక్రమణల (2024-2026) నివేదిక మరియు సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి అన్ని ఆధారాలతో విజ్ఞాపన పత్రం అందించా మన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో 11 కొత్త ప్రధాన ఆక్రమణ ప్రాంతాలను శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తించాలన్నారు. ప్రభుత్వం తన అధికారిక అఫిడవిట్లోనే 17,771.18 ఎకరాల భూమి పునరాక్రమణకు గురైందని అంగీకరించిందన్నారు. కానీ వాస్తవానికి ఆక్రమణలు ఇంకా ఎక్కువగానే ఉండొచ్చన్నారు. ఈ నెల 20వ తేదీన జరగ నున్న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ మీటింగ్లో ఈ తాజా ఆక్రమణలను రెడ్ జోన్లు గా గుర్తించి వాటిని తక్షణమే తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి కఠినమైన ఆదేశాలు జారీ చేయాలని పర్యావరణ వేత్తలంతా ముక్త కంఠంతో కోరుతున్నా రన్నారు.



# వైఎస్సార్సీపీ రాష్ట్ర కమిటీల్లో నూతన నియామకాలు

**విశాఖపట్నం జయ జయహే**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా నుండి రాష్ట్ర ప్రచార విభాగం ఉప అధ్యక్షుడిగా పరవాడ ఈశ్వరరావు ,రాష్ట్ర న్యాయ విభాగ ప్రధాన కార్యదర్శిగా కరణం క్రిష్ణ ,జిల్లా పార్టీ కార్యదర్శిగా పిల్లా సూరిబాబు నియమితులైన సందర్భంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు నిలి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.వారితో కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్ వర్మ,ద్రోణంరాజు శ్రీవత్సవ్, మార్కొన్డేయులు,బాజీనాయుడు, కాంద్రేగుల జగదీష్,రాధకృష్ణ,అప్పారావు,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.




# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

**ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 16, జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17, 18వ తేదీల్లో విశాఖపట్టణంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన ఉన్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం సమీక్షించారు. అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 17వ తేదీ రాత్రికి ఆయన విశాఖపట్టణం చేరుకొని, 18వ తేదీ ఉదయం నుంచి విశాఖపట్టణంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఎండాడ పరిధి రుషికొండ ఇస్కాన్ టెంపుల్ వెనుక భాగంలో నిర్మించతలపెట్టిన జ్యుడీషియల్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరుగుతుందని, దీని నిర్వహణలో జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రోటోకాల్, భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, వసతి ఇతర ఏర్పాట్లలో లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫస్ట్ ఏడీజే ఎం. వెంకట రమణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు



# మహోద్యమానికి మరో ముందడుగు

**మాతృభాషాభివృద్ధికి మార్గమేమి ?**

**విశాఖపట్నం (జయ జయహే)**

తెలుగుభాష రక్షణ కోసం.. కూటమి ప్రభుత్వంతో అమీతుమీ తేల్చుకొనేందుకు "తెలుగుదండు" ప్రజా ఉద్యమానికి మరోసారి సమాయత్తమౌతోంది. తెలుగుదండు కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం మరోసారి మాటతప్పిందని, తెలుగుభాష రక్షణ గురించి, తెలుగుజాతి వైభవాన్ని గురించి అద్భుతంగా ప్రవచనాలు వల్లిస్తుందే తప్ప, ఆచరణ మాత్రం "వట్టిస్తరాకు మంచినీళ్లు" సామెతలా తయారయిందని విమర్శించారు. తెలుగుదండు ఆధ్వర్యంలో.. ఈనెల 19వ తేదీ. ఆదివారం ఉదయం 10గంటలకు, విశాఖ పౌరగ్రంథాలయంలో.. "మాతృభాషాభివృద్ధికి మార్గమేమి?" అంటూ చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ వేదిక పై పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు, భాషోద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి సూచనలు, సలహాలు అందిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు మాస్ట్రో గజల్ శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు, భాషోద్యమకారులు డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారని, భవిష్యత్ కార్యాచరణ వేదికపైనే నిర్ణయం చేసి.. మాతృభాష మనుగడ కోసం మరోసారి ప్రజా ఉద్యమాన్ని మహోధృతంగా నడిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. తెలుగుభాష రక్షణ కోసం చేపట్టిన ఈ చర్చా కార్యక్రమంలో మాతృభాషాభిమానులందరూ అధికసంఖ్యలో పాల్గొని.. అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ సాహితీవేత్త చిన సూర్యనారాయణ, ప్రజాకవి మజ్జి దేవిశ్రీ, పద్యకవి నాగుల శ్రీనివాస్, భాషాభిమానులు శ్రీధర్, రవిమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 19న సమరసతా 3కె మారదాన్ రన్

**గోడ పత్రికను ఆవిష్కరించిన డా.కేఎన్ఆర్**

**విశాఖపట్నం (జయ జయహే)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ఎస్ సి మోర్చా అధ్యక్షులు పనతాల సురేష్ ఆధ్వర్యంలో ఏప్రెల్ 19 ఆదివారం ఉదయం 6 గంటలకు విశాఖ బీచ్ రోడ్డులో సమరసతా 3కె మారదాన్ రన్ నిర్వహించనున్న సందర్భంగా గోడ పత్రికను జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కట్టా పద్మ ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విశాఖ జిల్లాలో బీచ్ రోడ్డులో కాళీమాత గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు 3కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పాల్గొని పోటీల్లో గెలుపొందిన వారికి లక్ష రూపాయల విలువ చేసే బహుమతులను ఆయన చేతుల మీదగా అందజేస్తామని తెలిపారు. రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ ,టీ షర్ట్ అందజేస్తామని చెప్పారు. అందరూ పాల్గొని సమానత్వాన్ని చాటిచెప్పాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రుడు,సింగంపల్లి .శ్రీనివాసరావు,మేఘన,మధు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరణ

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

**భీమిలి, ఏప్రిల్ 16, జయ జయహే :**

భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. 3 వ వార్డు కృష్ణా కాలనీలో బోర్ వెల్ కావాలని, ఎస్సీ కాలనీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. పోస్టాఫీసు సచివాలయంలోకి మార్చాలని.. గొల్లలపాలెం, కుమ్మరిపాలెంలలో రోడ్లు, డ్రెయిన్లు కావాలని విజ్ఞప్తి చేశారు. చిప్పాడలో తమకు చెందిన ఎకరం భూమిని 22 -ఎ లో పెట్టారని.. ఆ స్థలంలో దివీస్ యాజమాన్యం హైస్కూల్ నిర్మించిందని బధిరులైన సరగడ అచ్చియమ్మ, రమణమ్మ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సొంతిల్లు లేనందున తమకు సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలం కేటాయించాలని విన్నవించారు. భీమిలి ఫుట్ బాల్ స్టేడియంలో యూజర్ ఛార్జీలు వసూలు నిలిపివేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో పి.రామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**క్షేత్రస్థాయి ప్రగతి లో అలసత్వం వద్దు**

**అధికారులకు ఆదేశించిన మంత్రి అచ్చం నాయుడు**

**టెక్కలి ఏప్రిల్ 16 జయ జయహే**



గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వము, నిర్లక్ష్యము లేకుండా సమగ్రంగా పనులు పూర్తి చేసేలా అధికారులు ఖచ్చితమైన పర్యవేక్షణలు జరపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు స్పష్టం చేశారు.శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ , చిన్న నీటిపారుదల, గ్రామీణ నీటిపారుదల, ఎన్ఆర్ఈజీఎస్ డి ఈ లు, ఏ ఈ లతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు,గ్రామీణ ప్రాంతంలో జరుగుతున్న మంచినీటి సౌకర్యాలు, రహదారులు, మౌలిక అవసరాల ను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

గ్రామస్థాయిలో సమగ్రమైన మౌలిక సదుపాయాల కల్పన చేయడమే ప్రభుత్వానికి ముఖ్యమని ఆయన తెలిపారు. రైతులు , ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయమని అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, గ్రామాల్లో అభివృద్ధి పనులు సంపూర్ణంగా కొనసాగేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు,గ్రామాల్లోని కాలువల్లో మట్టి దిబ్బలను తొలగించి సాగునీటిని సజావుగా సాగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఎలాంటి అనుమతులు అవసరమైతే తనను సంప్రదించాలని ఆదేశించారు. పాకివలస నుంచి కొత్తపల్లి వరకు నిర్మాణంలో ఉన్న రహదారిని త్వరగా పూర్తి చేయాలన్నారు, గ్రామీణ ప్రాంతాలకు రహదారుల సౌకర్యం ఎంతో అవసరం అని ఆయన అన్నారు.

ప్రతి గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు సక్రంగా అందేలా వేసవిని దృష్టిలో ఉంచి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలను, గ్రామాల్లో నీటి ట్యాంకులను నిర్మాణాలు చేపట్టి ఎటువంటి మంచినీటి సమస్య లు లేకుండా అధికారులు పర్యవేక్షణలు జరిపి పెండింగులో ఉన్న పనులను తక్షణమే పూర్తి జరిగేలా చూడాలని, ప్రభుత్వం ఇప్పటికే సంబంధిత నిధులను విడుదల చేసినట్లు మంత్రి అచ్చం నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహే

# గ్రామపంచాయతీ అభివృద్ధిలో మీ సహకారం మరువలేనిది


## సర్పంచ్ మఠం శాంత కుమారికి ఘనంగా సన్మానం





**మఠం (జయ జయహే)**

మఠం పంచాయతీ అభివృద్ధిలో పాలక వర్గ సభ్యులు, గ్రామస్తుల అందించిన సహకారం మరువలేనిదని సర్పంచ్, భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి పేర్కొన్నారు. హుకుంపేట మండలం మఠం గ్రామ సచివాలయంలో గురువారం గ్రామసభ, సన్మాన కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా గ్రామాభివృద్ధిలో తనకు సహకారం అందించిన పాక వర్గ సభ్యులకు, గ్రామస్తులకు వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి చేయాలనే తపన ఉంటే సరిపోదని దానికి సహకరించే వాళ్ళు లేకపోతే సాధ్యం కాదన్నారు. అందుకే మఠం గ్రామాభివృద్ధిలో ప్రజలంతా నిరంతరం సహకారం అందిస్తూనే ఉన్నారన్నారు. తన ప్రాంతం అభివృద్ధి చెందాలనే స్వార్థం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని అటువంటి తపన తాను ఈ ఐదేళ్లుగా ప్రజల్లోనూ పాలకవర్గ సభ్యుల్లోనూ చూసానన్నారు. గ్రామాభివృద్ధి గురించి నిరంతరం తపన పడే ఇలాంటి పాలకవర్గం, ప్రజలు ఉంటే ఏ గ్రామమైన కచ్చితంగా అభివృద్ధి చెంది తీరుతుందన్నారు. మఠం గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేశానని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించడం వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం పంచాయతీ పాలకవర్గం పని చేసిందన్నారు. సమస్యల గుర్తించడంలోనూ, వాటిని పరిష్కరించడంలోనూ పాలకవర్గం తనకు పూర్తి సహకారం అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రజలను, వివిధ డిపార్ట్మెంట్ల నుంచి వచ్చిన ప్రభుత్వ అధికారులను పాలకవర్గ సభ్యులు సన్మానించారు.



## శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి డాక్టర్ కందుల లక్ష రూపాయల విరాళం

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ వాసుల కొంగు బంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ కనక మహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు,నళిని దేవి దంపతులు లక్షరూపాయిల విరాళం అందజేశారు.గురువారం ఆలయ ఈవో శోభారాణికి ఈ విరాళం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ విశాఖ ప్రజలకు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు అంటే ఒక సెంటిమెంట్ ఉందన్నారు.అమ్మవారి మహత్యం తెలిసిన వారు మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులు తీసుకుంటారని తెలిపారు. ఉత్తరాంధ్ర కు చెందిన వారు ఏవరైన తిరుపతి వెళ్తే ఆ తర్వాత నేరుగా సింహాచలం దర్శనం చేసుకుని ,అటు నుంచి అమ్మవారి ఆలయానికి వస్తారని పేర్కొన్నారు.భక్తితో అమ్మవారిని ఏది కోరుకుంటే అదే జరిగితీరుతుందనే నమ్మకం ప్రజలలో ఉందన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రం ప్రజల పై ఉండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారిని ప్రార్దించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి, నాయుడు,కిరణ్,అప్పారావు, శ్రీకాంత్, ప్రశాంత్,వాసు, రమేష్, కేదార్నాధ్,బదిరీనాధ్, రవణ,రాజేష్,సుధ,మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

**విజయనగరం,,ఏప్రిల్ 16:( జయ జయహే )**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విజయనగరం జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన గురువారం ఉదయం సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ వార్షిక నివేదికను సభ్యులకు ఎజెండా అంశములు చర్చించడం జరిగినది. 2025-2026 వార్షిక సశీవత్సరం ఆదాయము మరియు ఖర్చులు, అదే విధంగా విజయనగరం జిల్లా శాఖ చేపట్టిన కార్యక్రమాలు రాబోయే సంవత్సరానికి చేపట్టబోయే కార్యకలాపాలు సభ్యులకు సెక్రటరీ నివేదించారు. ఎజెండాలలో ఒక అంశం అనగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి ఉన్నది. కానీ రాష్ట్ర పరిశీలకుల సూచన మేరకు ఆశావాదులు ఎక్కువగా ఉన్నందున రెడ్ క్రాస్ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ఎన్నికలు జరపలేమని వాయిదా వేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు . గతంలో రెడ్ క్రాస్ ఆర్థికపరంగా సేవలు అందించిన వారికి రక్తదానంతో పాటు మిగిలిన సేవలు అందించిన 25మందికి సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు రాష్ట్ర వైస్ చైర్మన్ ఫై. రామ చంద్రరాజు హాజరైనారు. కె.ఆర్. డి. ప్రసాదరావు చైర్మన్, జిల్లా అధికారులు, పాట్రన్స్, వైస్ పాట్రన్స్, జీవితకాల సభ్యులు మరియు ప్రస్తుత కాలపరిమితి ముగిసిన కార్యవర్గ సభ్యులు హాజరైనారు.

## సంపూర్ణ సమాచారంతో పట్టాదారు పుస్తకాలు




### నందిగామ0 గ్రామాల్లో లో కలెక్టర్ పర్యటన

**టెక్కలి ఏప్రిల్ 16 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా నందిగాశీ మండలంలోని సుభద్రపురం, కొండ తెంబూరు, గ్రామాల్లో జిల్లా కలెక్టరే స్వప్నికల్ దినకర్ పుండ్కర్ పర్యటించారు, రీ సర్వే అనంతరం రైతులకు అందజేసిన పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా సంపూర్ణమైన ఖచ్చిత సమాచారంతో పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల్లో భూపరిమితులు ఆధార్ ఫోన్ నెంబర్లు భూయజమాని పేర్లు, ఖచ్చితమైన సమాచారం ఉండేలా పరిశీలన చేయాలన్నారు, ఈ మేరకు రైతుల వద్దనున్న పట్టాదారు పాసు పుస్తకాల్లో ఉన్న వివరాలను చూసి రైతులకు అడిగి తెలుసుకున్నారు, రైతులు సంతృప్తి పడేలా పాసుపుస్తకాలు పంపిణీ జరగాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డిఓ ఎం కృష్ణమూర్తి, నందిగాం తహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి జాతర ముగింపు మహోత్సవాలు





**అనకాపల్లి జయ జయహే**

స్థానిక గవరపాలెం లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు గత నెల రోజులుగా అత్యంత వైభవంగా పాలకవర్గ సభ్యులు,భక్త మండలి నిర్వహించడం జరిగింది. గురువారం జాతర ముగింపు మహోత్సవం లో భాగంగా పట్టణ ంలో పురవీధుల గుండా అమ్మవారి ఘటాలు అమ్మవారి ఉత్సవమూర్తిని రధంలో ఊరేగించడం జరిగింది. పట్టణంలో మహిళా మండల్, భక్త మండల్ ,అమ్మవారు సారె ఊరేగింపు లో కోలాటం, భక్తి గీతాలు ,నృత్యాలు చేస్తూ ఈ అమ్మవారి ఊరేగింపు మహోత్సవంలో మహిళల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి నాగ శ్రీను ( గొల్ల బాబు) ఆలయ ఈవో వై శ్రీధర్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది



## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

**కొయ్యూరు : (జయ జయహే)న్యూస్ ఏప్రిల్ 17**

అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఈ రోజు కొయ్యూరు సబ్ఇన్స్పెక్టర్ మరియు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా, బస్ స్టాప్‌లు, పెట్రోల్ బంకులు మరియు ఇతర ముఖ్యమైన జనసమ్మర్ధం గల ప్రదేశాలలో మహిళల భద్రతకు సంబంధించిన పోస్టర్లు అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు.మహిళల భద్రతకు సంబంధించిన సూచనలు, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు మరియు పోలీసుల సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు వివరించారు.




## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాజమహేంద్రి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థుల విశేష ప్రతిభ

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో రాజమహేంద్రి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విషయాన్ని డైరెక్టర్లు తేతలి స్వరూప్ రెడ్డి, తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ తెలిపారు.మొదటి సంవత్సరంలో సీఈసీ గ్రూప్‌కు చెందిన అనసూయ రామ హర్షిని 500లో 491 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. రేలంగి పద్మాక్షి 486 మార్కులు సాధించగా, ఎంపీసీ గ్రూప్‌లో గుర్రం సిరి, రామోజి హేమ నాగ శ్రీహర్షలు 452 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు.రెండో సంవత్సరంలో పాక అరుణ 1000లో 968 మార్కులతో అగ్రస్థానం సాధించగా, పసలపూడి ఖ్యాతి 965 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. వివిధ సబ్జెక్టుల్లో పలువురు విద్యార్థులు 100కి 100 మార్కులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా డైరెక్టర్ తేతలి స్వరూప్ రెడ్డి విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ తక్కువ ఫీజులతోనే నాణ్యమైన విద్య అందించడం కళాశాల ప్రత్యేకత అని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సత్యనారాయణ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ సత్యసాయి విద్యా విహార్

**విశాఖపట్నం, ఏప్రిల్ 16, జయ జయహే :**

'ఆల్ ఇండియా సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన' పదవ తరగతి ఫలితాల్లో మరోసారి 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలతో ఎంవీపీ కాలనీలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు సత్తా చాటారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహంతో మెరుగైన ఫలితాలను సాధించారు. ఈ పరీక్షలకు శ్రీ సత్య సాయి విద్యా విహార్ నుండి హాజరైన మొత్తం 200 మంది ఉత్తీర్ణులయ్యారు . వీరిలో 36 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించగా, 125




మంది విద్యార్థులు డిస్టింక్షన్ (అంటే 75 శాతానికి పైగా మార్కులు) సాధించగా, 194 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల సగటు మార్కు శాతం 78.09 శాతంగా నమోదయింది.

ఈ పరీక్షా ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఆర్ జాస్మిత 97.5 శాతం మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం, ఐ నిషిత 96.5 శాతం మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, ముగ్గురు విద్యార్థులు ఎం లలిత్ ఆదిత్య , మాస్టర్ డి హేమ చంద్ర రాజు, ఆర్ ఎన్ సాయి దిత్య 95.8 శాతం మార్కులతో తృతీయ స్థానం సాధించారు. సబ్జెక్టుల వారీగా కూడా ఉత్తమ ఫలితాలతో అదరగొట్టారు. ఈ అపూర్వ విజయం సాధించినందుకు శ్రీ సత్య సాయి విద్యా విహార్ కన్వీనర్, ప్రశాంతి నిలయం శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ అడ్మిన్ కోఆర్డినేటర్ ఎస్.జి. చలం, ప్రిన్సిపాల్ చేకూరి వరలక్ష్మి , గవర్నింగ్ బాడీ సభ్యులు విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించి, విద్యార్థులందరికీ మెరుగైన ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియచేసారు.

# నిరుద్యోగ యువతకు అండగా 'పుస్తక వితరణ'

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం పుస్తక వితరణ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అధ్యక్షులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్ పాల్గొన్నారు గుంటూరుకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం.వి. శాస్త్రి ఉదార స్వభావంతో విరాళంగా అందించిన విలువైన పోటీ పరీక్షల పుస్తకాలు మరియు ప్లాంక్ లు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వన్నెంరెడ్డి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల 10,000 ఉద్యోగాల పైగా భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, గ్రంథాలయాల్లో చదువుకుంటున్న వందలాది మంది అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. గతంలో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు కోరిన విధంగా, తాజా ఎడిషన్ పుస్తకాలను ప్రొఫెసర్ శాస్త్రి





పంపడం అభినందనీయమని కొనియాడారు.

**విశాఖపట్నం నగరపౌరులకు దాతలకు పిలుపు**

విశాఖ నగరంలోని మేధావులు, సంపన్న వర్గాల వారు మరియు ఉన్నత పదవుల్లో ఉన్నవారు తమ వంతు సామాజిక బాధ్యతగా గ్రంథాలయాలకు పోటీ పరీక్షల పుస్తకాలను విరాళంగా ఇవ్వాలని ఆయన కోరారు. "పుస్తక రూపంలో మీరు ఇచ్చే విద్యాదానం ఒక నిరుద్యోగి జీవితంలో వెలుగులు నింపుతుంది" అని ఆయన పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రెటరీ బుర్రి కుమార్ రాజా అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## అమలులోకి వచ్చిన కార్మిక సంక్షేమ పథకాలు

**చోడవరం ఏప్రిల్ 16 , జయ జయహే**

చోడవరం సహాయ కార్మికధికారి పరిధిలో సబ్బవరం, కె. కోటపాడు, దేవరాపల్లి, రావికమతం, వి. మాడుగుల, బుచయ్యేపేట, ఛీడికాడ మండలములోగల భవన నిర్మాణ కార్మికులందరికి మార్చి ఒకటో తేదీ నుంచి సంక్షేమ పథకాలు పునరిద్దరించబడినట్టు కార్మిక శాఖ సహాయ సంక్షేమ శాఖ అధికారి పి. సూర్యనారాయణ చెప్పారు. ఈ నేపథ్యంలో కార్మికుల పిల్లలకు వివాహము జరిగేతే 40000/-లు, ప్రసుతి సహాయం క్రింద 20000/- , కార్మికుడు మరణిస్తే 60000/-లు, అంత్య క్రియలకు 20000/- ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పథకాలపై భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులుకు గురువారం అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పేమ్మా బాబ్జి , కొసర తాత రావు, వారధి సత్తిబాబు, జగదీష్, కోట్ని వెంకట సోమేశ్వరావు పాల్గొన్నారు. లేబర్ కార్డులును అర్జెంటుగా రెన్యువల్ చేసుకొనవలిసినదిగా సహాయ కార్మికాధికారి విజ్ఞప్తి చేశారు.

## ఈ-నామ్ రైతుకు వరమా ? శాపమా

**రైతు కష్టార్జితం దళారులు పాలు కావాల్సిందేనా ..?**

**చోడవరం : ఏప్రిల్ 16, జయ జయహే**



ఈ - నామ్ విధానం తో రైతుల కష్టార్జితం దళారుల పాలు కావలసి వస్తోందని, ఈ విధానాన్ని అధికార ప్రభుత్వాలు వెంటనే పునః సమీక్షించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు పోరాట గళం పేరుతో దళారీ వ్యవస్థ నుండి అన్నదాతను ఆదుకునేందుకు, ఏ.పీ రైతు సంఘం చేస్తున్న పోరాటాలను తెలియజేశారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పేరుతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి వాస్తవ ధరలు రైతుకు తెలియకుండా చేస్తున్నారన్నారు. సాంకేతికత, స్మార్ట్ ఫోన్ పరిజ్ఞానం లేని రైతాంగం ఎప్పటికప్పుడు వాస్తవ వస్తు ధరలను తెలుసుకోలేక, దళారుల చేతిలో మోసపోతున్నారని తెలిపారు. మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యాపారస్తులు, దళారుల దోపిడీని అరికట్టకుండా, తమ వంతు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ - నామ్ వచ్చినా, దళారీ వ్యవస్థ పోలేదని, రూపం మార్చుకొని రైతు ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. వివిధ పంటల ధరలను దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాలు బహిరంగపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ - నామ్ విధానాన్ని ప్రభుత్వాలు పునసమీక్షించాలని, మార్కెట్ యార్డుల్లో పంటల ధరలను స్పష్టంగా ప్రదర్శించాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) కు చట్ట బద్ధమైన గ్యారెంటీ కల్పించాలని, రైతాంగానికి అన్యాయం చేస్తే అధికారులు వ్యాపారులు దళారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జగన్ సీఎం అయినప్పుడే ప్రజాస్వామ్యం: డా. గూడూరి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**

రాష్ట్రంలో ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యం అందాలంటే జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశాయని, పూలే, అంబేద్కర్ ఆలోచనలతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయిందని, ఈ విషయాన్ని ప్రజలు ఇప్పటికే గ్రహించారని విమర్శించారు. జగన్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, 50వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన గుత్తుల కోటేశ్వరి, డా. గూడూరి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల హర్ష, సంసాని చంటిబాబు, కుక్కల మణి, మలిడి హైమావతి, ఎడ్ల లతా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ యువత ఓటర్ల జాబితా ప్రచురణ

**మాడుగుల ఏప్రిల్ 16 జయ జయహే**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు గురువారం మాడుగుల మండలంలో గల 29 గ్రామ పంచాయతీ లలో గ్రామ పంచాయతీ ఓటర్లు జాబితా, వార్డుల డివిజన్ వివరాలు ప్రచురించారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు(పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు) ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కాబట్టి ఆయా గ్రామాల్లో గల వాటర్ లో ఈ జాబితాను పరిశీలించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాడుగుల మండలంలో మొత్తం 56,538 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 27,473 మంది,స్త్రీలు 29,064 మంది ఉన్నారు. అలాగే మండల కేంద్రం మాడుగుల లో అత్యధికంగా 10, 069 మంది ఓటర్లు ఉండగా, రెండో మేజర్ పంచాయతీ కేజీ పురంలో 4,986 మంది, తదుపరి ఎం కోడూరులో 3093 మంది మూడో స్థానంలో ఉన్నారు. ఇక అత్యల్పంగా బీజేపురంలో 671 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 29 పంచాయతీలు 252 వార్డులు కలిగి ఉన్నయిా.



## అంగన్వాడి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**మాడుగుల ఏప్రిల్ 16 జయ జయహే**

కస్పా జగన్నాథపురం ఎస్సీ కాలనీలో గల అంగనవాడి కేంద్ర పిల్లలకి అవసరశీ నిమిత్తం విద్యా సామాగ్రి నీ అనకాపల్లి జిల్లా బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షుడు నిద్దాన కామేష్ ఆర్థిక సాయంతో గురువారం అందజేశారు. వాటిలో భాగంగా పెన్సిల్ , రబ్బార్స్, ఒక టేబుల్ ఫ్యాన్, చిన్నపిల్లలకు రాసుకోవడానికి పలకలు, కూర్చోడానికి చాపలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కచ్చా శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, కామేష్ మిత్రమండలి గ్రామ పెద్దలు అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణన సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**మాడుగుల ఏప్రిల్ 16 జయ జయహే**



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గురువారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని ఎమ్మార్వో ఎం. కిషోర్ లింకన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జనగణ ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే నెల ఒకటి నుండి 31 వరకు జరిగే జనగనను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. హౌస్ లిస్ట్ పేజ్ 1లో భాగంగా హౌస్ లిస్ట్ అండ్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెన్సెస్ 2027 లో భాగంగా ముందుగానే ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు సెల్ఫ్ అంటే ఎవరికి వాళు ళ్ళ వారి సొంత మొబైల్ లో వాళ్ళు డీటెయలే ఫుల్ చేసుకోవడానికి సి ఎం ఎం ఎస్ వెబ్పోర్టల్ అనేది లాంచ్ చేయడం జరిగిందన్నారు. దాన్లో భాగంగా ప్రతి ఇండియన్ సిటిజెన్ కూడా అందులో ఎవరికి వాళ్లకు వల్ల లాగిన్ అయ్యి వాళ్ళ డీటెయిల్స్ ని ఫీల్ చేసుకో వచ్చును. మనం సేవ్ చేసుకున్న డేటా ను మే ఫస్ట్ నుంచి ఎవరైతే హౌ స్ లీస్టింగ్ కలెక్ట్ చేయడానికి ఎన్నిమినేటర్స్ వస్తారో వాళ్ళకి ఆ డేటా ఇచ్చినట్లయితే మీ డేటాను వెరిఫై చేసి వాళ్ళు కన్ఫర్మ్ చేయవలసి ఉంటుంది. ఎక్కువ శాతం మంది ఈ కార్యక్రమంలో పాల్గొని,ప్రతి ఒక్కరు కూడా డిజిటల్ గా ముందుకు వెళ్తున్నారు కాబట్టి తప్పనిసరిగా ప్రతి ఒక్కరు కూడా సెల్ఫ్ ఎన్యుమరేషన్ పట్ల ఒకసారి అవేర్నెస్ తీసుకురావాల్సిందిగా జనగన శిక్షకులు ప్రసాద్ , శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికపై ఎమ్మెల్యే అభినందన

**మాడుగుల ఏప్రిల్ 16 జయ జయహే**

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఎన్నికవడం పట్ల సంధ్య మల్లె బండారు సత్యనారాయణమూర్తి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్టీఆర్ తో కలిసి పని చేశానని, ప్రస్తుతం చంద్రబాబు నాయుడుతో కలిసి పనిచేస్తున్నానని, మూడోతరం యువ నాయకుడు నారా లోకేష్ తో కూడా కలిసి పనిచేసే అదృష్టం లభించిందని అన్నారు. లోకేష్ ఆరాధ్యంలో తెలుగుదేశం పార్టీ మరింత ముందుకు సాగి వెళ్తున్న ఆశ భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు కూడా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండికిపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఏఎంసీ చైర్మన్ అప్పలరాజు, మండల పార్టీ కార్యదర్శి పి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ ఇతర నాయకులు లోకేష్ ఎందుకు పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## ఇంటర్‌లో మెరిసిన విద్యా కుసుమాలు

**విద్యార్థులకు అభినందనలు తెలిపిన బంగారు చిట్టి**

**యస్ రాయవరం, ఏప్రిల్ 16:-(జయ జయహే)**

యస్ రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో గంపల రేణుక బైపీసీలో 984 మార్కులు సాధించగా, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎం.పీ.సీ విభాగంలో ధోని నందిని459 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా రేవుపోలవరం గ్రామానికి చెందిన యువకుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో గ్రామ యువకులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన బంగారు చిట్టి, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గనగళ్ళ మధు, దూడ నూకరాజు, గనగళ్ళ శ్రీను, అర్జిల్లి రాజు, మైలపల్లి శ్రీను, కొమర తాతాజీ, గరికిన గోవిందు, చేపల దాసు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలపై తేనె తీగల దాడి

**తీవ్రంగా గాయపడినవారిని జీజీహెచ్ కు తరలింపు**

**కాకినాడ (జయ జయహే)**

పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మికంగా తేనె తీగల గుంపు కూలీలపై దాడి జరిగింది. ఈ ఘటనలో స్వల్పంగా గాయపడిన 19 మంది ఉపాధి కూలీలు పెదపూడి కేంద్రానికి తరలించి చికిత్స అందించగా మరో ఐదుగురు ఉపాధి కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే సహచర కూలీలు ఎన్ఆర్జీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శివ స్థానికుల సహాయంతో ప్రాథమిక చికిత్స కోసం సమీప సీహెచ్సీకి తరలించారు. అనంతరం తీవ్రంగా తేనెటీగలు దాడి చేసిన ఐదుగురు ఉపాధి కూలీలను కాకినాడ జీజీహెచ్ కు తరలించారు. ప్రస్తుతం బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న డ్వామా పీడీ ఎస్. మధుసూదన్.. డ్వామా ఫైనాన్స్ అధికారి విజయభాస్కర్ ఇతర అధికారులతో కలిసి వెంటనే ఆసుపత్రికి చేరుకుని గాయపడిన కూలీలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు. పెదపూడి సిహెచ్ లో చికిత్స పొందుతున్న 19 మంది పరిస్థితి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం ఇంటికి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందన్నారు. ఈ పరిశీలనలో డ్వామా ఏవో అబ్రహం లింకన్, ఏపీవో సత్యనారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహో

# వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

## వేడి ఎక్కువైతే డీహైడ్రేషన్

**వేసవి కాలంలో ప్రపంచవ్యాప్తంగా వడగాలుల తీవ్రత పెరుగుతోంది. వరుసగా కొన్ని రోజులు అధిక ఉష్ణోగ్రతలు కొనసాగితే, శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి మరింత కష్టపడాల్సి వస్తుంది. దీర్ఘకాలం వేడి ప్రభావానికి గురైతే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు.**



**వడదెబ్బ వల్ల మెదడు, గుండె, కిడ్నీలు వంటి ముఖ్య అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అధిక వేడి గుండెపై కూడా ఒత్తిడిని పెంచుతుంది. శరీరాన్ని చల్లబరచడానికి గుండె ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అంతేకాకుండా వడదెబ్బ కారణంగా కిడ్నీలు కూడా ప్రభావితమవుతాయి. డీహైడ్రేషన్, రక్త ప్రవాహం తగ్గిపోవడం వల్ల కిడ్నీల పనితీరు దెబ్బతింటుంది. రాత్రిపూట అధిక ఉష్ణోగ్రతల వల్ల నిద్రలో అంతరాయం కలుగుతుంది. దీని వల్ల చిరాకు, అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయి. దీర్ఘకాలిక వేడి మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపి ఒత్తిడి, మూడ్ మార్పులకు కారణమవుతుంది. వడగాలుల కారణంగా ఇలా మొత్తం శరీరం అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వైద్యులు తెలియజేస్తున్నారు.**

2025లో వెలువడిన పరిశోధనలు వడగాలులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రమాదాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తీవ్రమైన పరిస్థితుల్లో మరణాలను 33 శాతం వరకు తగ్గించడానికి ప్రత్యేక చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. వడగాలుల సమయంలో శరీరంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా శరీరం సుమారు 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నిలుపుకుంటుంది. కానీ వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సమతుల్యతను కాపాడుకోవడం కష్టమవుతుంది.
శరీరం చల్లబడటానికి ప్రధానంగా చెమట ద్వారా, చర్మానికి రక్తప్రసరణ పెంచడం ద్వారా పని చేస్తుంది. చెమట గ్రంథులు నీరు, లవణాలు విడుదల చేస్తాయి. ఈ చెమట ఆవిరైపోయే సమయంలో శరీరంలోని వేడి బయటకు వెళ్లిపోతుంది. అలాగే చర్మానికి దగ్గరగా ఉన్న రక్తనాళాలు విస్తరించి ఎక్కువ రక్తాన్ని పంపుతాయి. దీంతో వేడి బయటకు వెళ్ళే ప్రక్రియ వేగవంతమవుతుంది. ఈ రెండు ప్రక్రియలు కలిసి శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. అయితే ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు లేదా గాలి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సహజ శీతలీకరణ ప్రక్రియలు సమర్థవంతంగా పనిచేయవు. దీర్ఘకాలం వేడి ప్రభావం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదం పెరుగుతుంది. చెమట ద్వారా శరీరం నీటితో పాటు ఎలక్ట్రోలైట్స్‌ను కోల్పోతుంది. తగినంత ద్రవాలు తీసుకోకపోతే అలసట, తల తిరగడం, తలనొప్పి, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన డీహైడ్రేషన్ రక్తపోటు, రక్తప్రసరణపై ప్రభావం చూపి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.
శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించలేకపోతే హీట్ ఎగ్జాషన్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. అధిక చెమట, బలహీనత, వాంతులు, కండరాల నొప్పులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశలో చర్మం చల్లగా, తడిగా అనిపించినప్పటికీ శరీరం లోపల వేడి ఎక్కువగా ఉంటుంది. సరైన చికిత్స లేకపోతే ఇది మరింత ప్రమాదకర స్థితికి దారితీస్తుంది. వడగాలుల సమయంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి వడదెబ్బ. ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కి పైగా పెరుగుతుంది. గందరగోళం, వేగంగా గుండె కొట్టుకోవడం, పొడిగా వేడిగా ఉండే చర్మం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది అత్యవసర వైద్య పరిస్థితి. దీనికి వెంటనే చికిత్స అవసరం అని వైద్యులు సూచిస్తున్నారు.

### వడగాలుల నుంచి రక్షణ అవసరం..

కనుక వడగాలుల సమయంలో రక్షణ కోసం సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. దాహం లేకపోయినా తరచూ నీరు తాగాలి. తేలికపాటి, సడలించిన దుస్తులు ధరించాలి. మధ్యాహ్నం వేడి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం నివారించాలి. ఫ్యాన్లు, ఏసీ, చల్లని ప్రదేశాలు ఉపయోగించాలి. చల్లని స్నానాలు కూడా శరీరాన్ని చల్లబరుస్తాయి. పిల్లలు, వృద్ధులు, పెంపుడు జంతువులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. వీరు వేడి ప్రభావానికి త్వరగా గురవుతారు. హీట్‌వేవ్‌లు శరీర ఉష్ణోగ్రత నియంత్రణను ప్రభావితం చేసి డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదాలకు దారితీస్తాయి. కనుక జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. వేడి ప్రభావాన్ని అర్థం చేసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలను నివారించవచ్చు. తీవ్రమైన వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని వైద్యులు చెబుతున్నారు.




## యోగాసనాలు... ఇవి గుండెకు ఎంతో మేలు

**అధిక కొలెస్ట్రాల్‌ను వైద్యపరంగా హైపర్ కొలెస్ట్రోలేమియా అని పిలుస్తారు. ఇది నియంత్రణలో లేకపోతే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామంతో పాటు యోగాను కూడా రోజువారీ జీవితంలో చేర్చుకోవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ కార్డియాలజీలో ప్రచురితమైన సమీక్షా అధ్యయనం ప్రకారం యోగా సాధన చేయడం వల్ల చెడుకొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్, రక్తపోటు స్థాయిలు మెరుగుపడినట్లు వెల్లడైంది.**


**భుజంగాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం..**

కొన్ని యోగా ఆసనాలు రక్తప్రసరణను మెరుగుపరచడం, జీర్ణక్రియను ఉత్తేజించడం, మెటబాలిక్ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. కనుక కొలెస్ట్రాల్‌ను సహజంగా నియంత్రించడంలో ఉపయోగపడే ఆరు సులభమైన యోగా ఆసనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. భుజంగాసనం (కోబ్రా పోజ్) న్యూరోఎండోక్రైన్ వ్యవస్థపై ప్రభావం చూపి గ్లూకోజ్, లిపిడ్ మెటాబాలిజాన్ని మెరుగుపరచవచ్చని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ యోగా అధ్యయనం సూచిస్తోంది. ఈ ఆసనాన్ని చేయాలంటే పొట్టపై పడుకుని, చేతులను భుజాల దగ్గర ఉంచాలి. మెల్లగా ఛాతిని పైకి ఎత్తుతూ, మోచేతులను కొంచెం వంచి భుజాలను రిలాక్స్‌గా ఉంచాలి. కొన్ని శ్వాసల పాటు ఈ స్థితిలో ఉండి తిరిగి ప్రారంభ స్థితికి రావాలి. ఈ ఆసనం రక్తప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అర్ధ మత్స్యేంద్రాసనం కూర్చుని చేసే మలుపు ఆసనం. ఇది పొట్టలోని అవయవాలను మసాజ్ చేస్తూ జీర్ణక్రియను, మెటబాలిజాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కాళ్లను చాపి కూర్చుని ఒక కాలును వంచి ఎదురు తొడ బయట ఉంచాలి. తరువాత శరీరాన్ని వంచిన కాలి వైపు తిప్పుతూ వెన్నును నిటారుగా ఉంచాలి. దీన్ని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల అంతర్గత అవయవాల పనితీరు మెరుగుపడుతుంది.



## షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడానికి

# సులభమైన మార్గాలు



చక్కెర తినాలనే కోరిక (షుగర్ క్రేవింగ్స్) చాలా మందిలో సాధారణంగా కనిపించే సమస్య. అయితే ఈ కోరికలను అదుపులో పెట్టుకోకుండా తరచుగా తీపి పదార్థాలు తీసుకుంటే, ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో పోషకాహార నిపుణులు షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడానికి సులభమైన మార్గాలను సూచించారు.

**ముఖ్యంగా క్రోమియం అనే ఖనిజం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. క్రోమియం శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంతో పాటు, ఆకలి, తీపి పదార్థాలపై కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్రోమియం పికోలినేట్ అనే రూపంలో ఈ ఖనిజం సప్లిమెంట్లలో ఎక్కువగా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న వారిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.**

**వీటిని తీసుకోవాలి..**

క్రోమియం అధికంగా ఉండే ఆహారాలలో బ్రోకలీ ముఖ్యమైనది. ఇది పోషకాలు సమృద్ధిగా ఉండే కూరగాయగా మాత్రమే కాకుండా, రోజువారీ క్రోమియం అవసరాన్ని కూడా కొంతవరకు తీర్చగలదు. అలాగే దాల్చిన చెక్క (సినమన్) కూడా సహజంగా క్రోమియం అందించే పదార్థంగా భావించబడుతుంది. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. బెర్రీలు కూడా క్రోమియంకు మంచి వనరులుగా పరిగణించబడుతున్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు తీపి రుచితో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఈ ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చడం ద్వారా శరీరానికి సహజంగా క్రోమియం అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ ఆహారం అయినా మితంగా తీసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం పాటించడం ద్వారా మాత్రమే షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించవచ్చు. ఒకే పదార్థంపై ఆధారపడకుండా వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం అవసరం.

**షుగర్ క్రేవింగ్స్‌ను తగ్గించుకోవచ్చు..**

ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే టైప్–2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రోమియం స్థాయిలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి సమస్యలతో కూడిన మెటబాలిక్ సిండ్రోమ్‌లో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ క్రోమియం స్థాయిలు తగ్గే అవకాశం ఉండటంతో, సరైన ఆహారంతో పాటు అవసరమైతే సప్లిమెంట్లు కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. క్రోమియం ఉన్న ఆహారాలను రోజువారీ జీవనశైలిలో చేర్చడం ద్వారా షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడంతో పాటు, సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడుకో



Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com